# థాంక్స్ మమ్మీ!

డా॥ యమ్. సుగుణరావు




"జయ జయ జయ ప్రియభారత... జనయిత్రి దివ్యధాత్రి..." మోహన పాడుతోంది. ఆమె గొంతులోనుంచి వస్తున్న పాటను ఆ సభలోనివారు తన్మయత్వంతో వింటున్నారు. అలలు అలలుగా మృదువుగా ఆమె గొంతులో స్వరాలు పలుకుతున్నాయి.

మోహన పాడుతున్నా ఆమె చూపులు సభకు నలువైపులా ప్రసరిస్తున్నాయి. తమ స్కూల్ వార్షికోత్సవానికి వచ్చిన ఆ ప్రేక్షక సమూహంకేసి చూస్తుంటే ఆమె హృదయం మూగగా రోదిస్తోంది. కళ్ల నుంచి వస్తున్న కన్నీటిని బలవంతంగా ఆపుకొంటోంది. వరుసల్లో కూర్చున్న జంటలు అమ్మలు, నాన్నలు... తమ స్కూల్ మేనేజిమెంట్ పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించింది. అతిథులకు వేరే వరుసల్లో ఏర్పాటు చేశారు. 'అందరి పిల్లల తల్లిదండ్రులు కనిపిస్తున్నారు... కానీ, తన తల్లి పక్కన సీటు మాత్రం ఖాళీగా, తనను వెక్కిరిస్తూ, తన ఆందోళనను

పైకి కనబడనీయకుండానే పాట పాడడం పూర్తి చేసింది మోహన.

మోహన పాడడం పూర్తి కాగానే ప్రేక్షకుల్లో చప్పట్లు. స్టేజీ దిగి క్రిందకు రాకుండా గ్రీన్‌రూంలోకి వెళ్లింది.

పదిహేనేళ్ల మోహన మనసులో ఏవో ఆలోచనలు. తన సహాధ్యాయుల్ని చూస్తే ఏదో బాధ! వారి నాన్నలు స్కూటర్లలోనూ, కారుల్లోనూ దింపుతారు. ఐస్‌క్రీంలు కొని పెడతారు. ఆ పిల్లలు డాడీల మెడల చుట్టూ చేతులు వేసి సుతారంగా గారాలు పోతారు... కానీ తను?!!

మోహనలో ఎన్నో ప్రశ్నలు. జవాబు దొరకనివి. తనకు ఊహా తెల్సిందగ్గర్నుంచీ తండ్రి గురించి అడుగుతోంది. కానీ తల్లే నోరు విప్పదు. సంభాషణ వేరే వైపు మళ్లిస్తుంది. కొన్నిసార్లు మాత్రం నువ్వు పెద్దయ్యాక తెలుస్తుందిలేమ్మా...అంటుంది. తనిప్పుడు పెద్దదైంది. వచ్చే సంవత్సరం కాలేజీకి వెళుతుంది... కానీ ఇంకా తనకు తండ్రి గురించి చెప్పదేం' ఆలోచిస్తూ ఆ గ్రీన్‌రూంలో కూర్చుంది.

"ఏమిటి తల్లీ నాతో చెప్పకుండా ఇక్కడకు వచ్చావ్" తల్లి కరుణ మాటలతో తలెత్తి చూసింది మోహన. ఆమెకు దుఃఖం ముంచుకొచ్చింది. ఏడుస్తూ తల్లిని చుట్టేసింది. కరుణకు విషయం అర్థమైంది. మోహన అంతరంగంలో మెదిలే ఆవేదన ఆమెకు తెలుసు. కూతుర్ని నడిపించుకుంటూ తీసుకొచ్చింది. ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇద్దరూ కూర్చున్నారు తమతమ సీట్లలో.

పావుగంట తర్వాత బహుమతుల కార్యక్రమం తలొంచుకుని కళ్లుమూసుకున్న మోహన తల నిమురుతోంది కరుణ.

స్కూల్ ప్రిన్సిపాల్ పేర్లు పిలుస్తున్నారు. బెస్ట్ సింగర్ మోహన. వెళ్లి ప్రైజ్ తీసుకుంది. ఫస్ట్ ఇన్ డిబేటింగ్ మోహన. మళ్లీ పిలిచారు స్టేజీ మీదకు. స్టేజీ మీదకు వెళ్లి ప్రైజ్‌తో తిరిగివస్తున్నప్పుడు బెస్ట్ ఆల్‌రౌండర్ మిస్ మోహన అనే పిలుపుతో సభలో హర్షధ్వానాలు. సభలో అంతా చప్పట్లు కొడుతున్నా మోహన మనసులో బాధ తీరలేదు. "మోహన నీకు బోలెడు ప్రైజ్‌లు వచ్చాయి అయినా ఇంకా ఎందుకు అలా మూడీగా ఉన్నావ్..." తల్లి అంటున్న మాటలకు కన్నీళ్లు తుడుచుకుంది.

మీటింగ్ అయిన తర్వాత కరుణ, మోహనను తీసుకుని ఇంటికి బయలుదేరింది తన మోపెడ్ మీద.

000

ఇంట్లోకి రాక మునుపే కళ్లు మూతలు పడి నిద్ర ముంచుకొచ్చింది మోహనకు. సోఫాలో పడుకుని టీవీ చూస్తూ కునికిపాటలు పడుతోంది.

అరగంట తర్వాత కరుణ ప్లేట్‌లో అన్నంతో వచ్చింది. "అయ్యో... పడుకున్నావా..." అంటూ తనే ముద్దలు కలిపి తినిపించింది.

వంటగదిలో పని ముగించుకుని కరుణ వచ్చి కూతురి పక్కనే కూర్చుంది. మోహన తల్లిఒడిలోనే నిద్రపోయింది.

000

అర్థరాత్రి.... హఠాత్తుగా మెలకువ వచ్చింది మోహనకు. తనెక్కడుంది?... తల్లి ఒడిలో... 'అమ్మ కూర్చునే నిద్రపోతోంది... అయ్యో .. తను లేస్తానని అలాగే కూర్చుంది' అనుకుంటూ "మమ్మీ... మనం బెడ్‌రూంలోకి వెళదాం..." అంది.

కరుణ, గబగబా లేచి కూతుర్ని తీసుకుని బెడ్‌రూంలోకి వెళ్లింది.

గదిలో బెడ్‌లైట్ ఎర్రగా వెలుగుతోంది. కిటికీ లోంచి లోపలికొచ్చిన సన్నజాజిపూల గుభాళింపు ఆ గదంతా పాకింది. తెల్లటి గోడల మీద బైటనించొచ్చిన వెన్నెల నీడలుగా కదులుతోంది. మోహన కిటికీలోంచి చూసింది. అంతా నిశ్శబ్దం. కళ్లు మూసుకుందామనుకున్నా ఆమెలోని ఆలోచనలు నిద్రపోనియ్యడంలేదు. తల్లివైపు తిరిగి రెండు చేతులతో తల్లిని చుట్టేసింది. కరుణ కూతురిని దగ్గరకు తీసుకుంటూ "పడుకో తల్లీ! నేను ప్రొద్దున్నే లేచి... నిన్ను స్కూల్‌కి పంపి నేను ఆఫీసుకు వెళ్లాలిగా..." అంది.

"నిద్ర పట్టడం లేదు మమ్మీ... కథ చెప్పవా!" అంది తల్లితో. కరుణ క్షణంసేపు ఆలోచనలో పడింది. మోహనకు చిన్నతనం నుంచీ పడుకునే ముందు తనతో కథలు చెప్పించుకునే అలవాటు ఉంది. తను కథ పూర్తి చెయ్యగానే నిద్రలోకి జారుకుంటుంది. అలా అనుకుంటూ ఆమె కథ చెప్పడం ప్రారంభించింది.

"పూర్వకాలంలో కుంతలదేశాన్ని మగధీరుడు అనేరాజు పాలించేవాడు. ఆయన భార్యకు తొలి సంతానంగా కూతురు పుట్టింది. పురుషులు మాత్రమే రాజ్యాన్ని పరిపాలిస్తారనే అహంకారంతో పుట్టిన కూతుర్ని అడవిలో వదిలేసి రమ్మని తన సైనికులకు ఆజ్ఞ జారీ చేశాడు రాజు. రెండోసారి కాన్పులో మళ్లీ ఆడపిల్ల. ఈ సారి ఆమెను కొండమీంచి లోయలో పడేయించాడు రాజు. ఆ తర్వాతా ఆడపిల్ల పుట్టడంతో నదీప్రవాహంలో



## తూ చీజ్ బడీ హై మస్త్ మస్త్!

కమర్షియల్ చిత్రాల్లో తన స్థానాన్ని కాపాడుకోవడం కోసం రవీనా ఎప్పటికప్పుడు కొత్త ట్రిక్కులు వేస్తూంటుంది. నటనలో వాస్తవికత కనపడేందుకు గాను హెయిర్ స్టయిల్, మేకప్ విషయంలో ఎక్స్‌పర్‌మెంట్లు చేయాలనుకుంటోంది. తాజాగా హర్మేష్ మల్హోత్ర 'అఖియోఁసే గోలీ మారె', స్మితాఠాక్రే 'హమ్ ఏక్ హమారా ఏక్', కుందన్ షా 'కసమ్ సే' మధుర్ భండార్కర్ 'సట్టా' చిత్రాల్లో ఏదో కొత్తదనాన్ని చూపాలనుకుంటోంది. గోవిందాతో పనిచేసి స్టార్‌డమ్ రావడంతో, ఇక సెక్సీ పాటల్లో నటించేటప్పుడు ఏవైనా కొత్త మెరుపులు చూపాలని నిశ్చయించుకుందట. ఎందుకంటే 'మొహ్రా'లో 'తూ చీజ్ బడీ హై మస్త్ మస్త్', 'అక్స్'లో 'రబ్బా రబ్బా' పాటల్లో సెక్సీ డాన్స్‌తోనే తనకింత పేరు వచ్చిందని చెబుతోంది రవీనా! రాబోయే చిత్రాల్లో రవీనాటండన్ తన అందచందాల్ని ఆరబోసి ప్రేక్షకులను కనువిందు చేయనుంది.

- జె.

వదిలెయ్యమని సైనికులకు చెప్పి పంపాడు. నాలుగోసారి రాణి మళ్లీ కూతుర్నే కన్నది. చెప్పడం ఆపి కరుణ కూతురి వంక చూసింది ఆమె నిద్రపోయిందేమోనని.

మోహన ఆతృతగా అడిగింది... "నాలుగోసారి పుట్టిన ఆ పాపనూ చంపేశాడా, ఆ రాక్షస తండ్రీ..." మోహన మాటలకు వెంటనే, "లేదమ్మా... తన కూతురు పుట్టిన వెంటనే ఆ రాజు భార్య రాజును విడిచి వేరే దేశం వెళ్లిపోయింది. కూతురిని తీసుకుని... తనే... అనేక కష్టాలు పడి కూతుర్ని పెంచింది... ఆ అమ్మాయిని అన్ని విద్యలలో ప్రవీణురాలిని చేసింది. మగవారితో సమానంగా ఆమెను పెంచింది. అలా ఆమె కూతురు కొన్నేళ్లకు తన తండ్రి మీద దండయాత్ర చేసి ఆ రాజ్యాన్ని కైవసం చేసుకుంది. తనే యువరాణిగా పట్టాభిషిక్తురాలయ్యింది" చెప్పడం పూర్తి చేసిన కరుణ కళ్లవెంట కన్నీరు.

మోహనకు తల్లెందుకు ఏడుస్తోందో అర్థం కాలేదు. "ఏమిటి మమ్మీ..." అంది. కరుణ నుంచి సమాధానం లేదు. అలా ఏడుస్తూనే నిద్రలోకి జారుకుంది. కాస్సేపటికి మోహనా నిద్రపోయింది.

000

నుదుటిమీద మెత్తడి స్పర్శతో కళ్లు తెరిచింది మోహన. ఎదురుగా తల్లి. తలస్నానం చేసి ఫ్రెష్‌గా కనిపించిది. రాత్రి ఏడ్చిన ఛాయలు ఆమె ముఖంలో లేవు. అమ్మయ్య అనుకుంటూ మోహన గబగబ మంచం మీంచి లేచి స్కూల్ కోసం తయారుకాసాగింది.

కరుణ రెండు లంచ్‌బాక్స్‌లు సర్ది డైనింగ్ టేబుల్ మీద ఉంచింది.

బైటకు వస్తున్న మోహనను వెంటనే కేకేసింది కరుణ...

"పిన్ని ఈరోజు సాయంత్రం వస్తుందట. తాళం చెవి పక్కింటి ఆంటీ వాళ్లకు ఇచ్చి వెళతాను. నేను వచ్చేవరకు పిన్నిని ఎంటర్‌టైన్ చెయ్యి..." అంది కరుణ.

"అలాగేనమ్మా" అంటూ పరిగెత్తింది మోహన. పిన్ని వస్తుందని తెలియగానే మోహనలో ఆనందం వెల్లువలా పెల్లుబికింది. ఆమె వస్తే మోహనకు చాలా కాలక్షేపం. తల్లి ఆఫీసుకు వెళ్లినా సిటీ అంతా చూపిస్తుంది. బీచ్, హుడా పార్క్... ఇలా పిన్నితో నగర సందర్శనం. ఎన్నో కథలు... కబుర్లు... తన తల్లికి స్వయానా చెల్లి అయిన కీర్తన పిన్ని అంటే ఆమెకి ప్రాణం. మోహన మనసంతా పిన్ని చుట్టూ తిరుగుతోంది.

000

సాయంత్రం స్కూల్ బస్సు ఇంటి ముందు ఆగగానే బస్ లోంచి లేడి పిల్లలా కిందకు గెంతింది మోహన. గబగబా పరుగులాంటి నడకతో ఇంటికి చేరుకుంది. తలుపు తట్టగానే నవ్వుతూ తలుపు తీసింది కీర్తన. "హాయ్ పిన్నీ!" అంటూ విష్ చేసింది.

కీర్తన వెంటనే మోహనను ముద్దు పెట్టుకుని "నువ్వు వెంటనే చేతులు కడుక్కురా... నీకోసం మంచి స్వీట్స్ తెచ్చాను" అంది.

పావుగంట తర్వాత బాత్‌రూం నుంచి బైటకొచ్చింది మోహన. అప్పటికే డైనింగ్ టేబుల్ మీద ప్లేట్లో స్వీట్స్ వేసి ఉంచింది.

మోహన తింటూ ఆలోచనల్లో పడింది. "ఏంటీ మూడీగా ఉన్నావ్" అంది కీర్తన.

"రాత్రి అమ్మ ఏడ్చింది... నాకో కథ చెబుతూ..." అంది మోహన.

"ఏమిటా కథ..." అంది కీర్తన ఆతృతగా.

రాత్రి తల్లి తనతో చెప్పిన కథ చెప్పింది మోహన. ఆ కథ వింటూ ఆలోచనలో పడింది కీర్తన. 'ఈ కథ నీ తల్లి కథేనమ్మా...' అనుకుంది.

కరుణ భర్త మంచి ఉద్యోగస్తుడు. అతని తండ్రికి ఆస్తిపాస్తులున్నాయి. ఒక్కడేకొడుకు.... పెళ్లయినా సంవత్సరానికి కరుణ గర్భవతి అయింది. స్కానింగ్‌లో ఆడపిల్ల అని తేలడంతో ఆమెకు అబార్షన్ చేయించాడు ఆమె భర్త. ఆ తర్వాత ఆమె మళ్లీ 'కన్సీవ్' అయ్యింది. మళ్లీ రిపోర్టుల్లో ఆడపిల్ల అని నిర్ధారణ కావడంతో అబార్షన్ చేయించారు. ఇలా మూడు సార్లు జరిగింది. కరుణ భర్తకు ఆడపిల్లంటే ఇష్టం లేదు. తమ వంశానికి వారసులు మిగలకుండా పోతారని అతడి భయం. నాలుగోసారీ ఆమె కడుపులో కూతురు. అయితే కరుణ ఒప్పుకోలేదు. ఆమెని విడిచిపెట్టి వేరే అమ్మాయిని మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. కరుణ కూతుర్ని కని... ఉద్యోగం చేసుకుంటూ తనకాళ్ల మీద తను బ్రతుకుతోంది... కూతురికి ఈ గతం తెలీదు. అందుకే ఆమెలో ఈ సంఘర్షణ...' ఆలోచిస్తున్న కీర్తన భుజాలు కుదుపుతూ, "ఏమిటి పిన్నీ మాట్లాడవు" అంది. కీర్తన వెంటనే మోహన ముఖంలోకి చూసింది.

'ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న అమ్మాయి, తండ్రిని గురించిన ఘర్షణ పనికిరాదు. బహుశా ఈమె చిన్నపిల్లని కాబోలు అక్క చెప్పకుండా ఊరుకుంది. అయినా చెప్పాల్సిన సమయం వచ్చింది...' అలా అనుకుంటూ కీర్తన క్లుప్తంగా చెప్పింది ఆమె తండ్రి తల్లిని వదిలేసిన గతం గురించి.

మోహన నిశ్చేష్టురాలైంది. తనకు డాడీ లేకపోవడానికి కారణం ఇదా అంటూ ఆమె హృదయం క్షోభపడింది. 'ఈ జీవితమే ఒక అందమైన అనుభవం ఈ జీవితంలో సుధలొలికించే మధురానుభూతులెన్నో' ఎక్కడో చదివిన కొటేషన్ గుర్తుకొచ్చింది మోహనకు. ఈ లోకంలోకి తనను నడిపించిన తల్లికి మనసులోనే 'థేంక్స్ మమ్మీ' అనుకుంది మోహన. ■

## ఎండనుండి రక్షించే దానిమ్మ

ముత్యాల్లా మెరిసే ఎరుపు గింజల దానిమ్మపండు రక్తాన్ని శుద్ధి చేస్తుందనీ, శరీరంలో రక్తం పెంచుతుందని చాలామందికి తెలుసు. అయితే ఎండవల్ల దెబ్బతిన్న చర్మానికి ఇది మంచి రక్షణిస్తుందని ఇటీవల కనుగొన్నారు. బాగా పండిన ఎర్రని దానిమ్మ గింజల రసం విశేషగుణం కలిగివుందని మరడ్ కంపెనీ రిసెర్చ్‌లో తేలింది. సన్‌స్క్రీన్ క్రీమ్‌లో ఈ రసాన్ని కలిపినట్లయితే ఈ క్రీమ్ ప్రభావం 20 శాతం వృద్ధి చెంది చర్మానికి మరింత రక్షణివ్వడమే కాకుండా చర్మసౌందర్యం పెరుగుతుందని అంటున్నారు.

- జె.